**పత్రికా ప్రకటన**

**తేది.10.09.2017.**

## కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలో తలుపులు తెరచి ఉన్న ఇంటిలో దొంగతనానికి పాల్పడిన పాత నిందితుని అరెస్టు

**అతని వద్దనుండి రూ.16 వేల నగదు స్వాధీనం**

ఈ మధ్య కాలంలో నగరంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టిసారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు సిసిఎస్ పోలీసులు అనుమానిత వ్యక్తులపై గట్టి నిఘాను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ది.10.09.2017న సి.సి.యస్. పోలీసులకు అందిన సమాచారం మేరకు విజయవాడ సిటీ, గవర్నర్ పేట, చల్లపల్లి బంగళా వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న పాతనేరస్తుడు అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది.

విచారణలో నిందితుడు కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధిలో నిర్మల్ భవన్ వద్ద ఒక ఇంటిలో రూ.16 వేల నగదు దొంగిలించినట్లు వెల్లడి కావడంతో ఆ నిందితున్ని అరెస్ట్ చేసి అతని వద్దనుండి రూ.16 వేల నగదును స్వాధీనం చేసుకోవడం జరిగింది.

విచారణలో తెలంగాణా రాష్ట్రా సూర్యాపేట జిల్లా, ఏకుల మందారం, మేళ్ళచెరువు మండలానికి చెందిన శ్రీకాకుళపు రత్నాల రామాచారి (26 సం॥) పాతనేరస్తుడు ఇతను కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధిలో నేరాలకు పాల్పడి జైలుకు వెళ్ళి బయటకు వచ్చి మరలా తన పాత ప్రవృత్తి మానక తనకు వున్న చెడువ్యసనాలకు అలవాటు పడి వాటిని తీర్చుకొను నిమ్మితం మరలా కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధిలో నిర్మల్ భవన్ వద్ద ఒక ఇంటిలో రూ.16 వేల నగదు దొంగిలించినట్లు వెల్లడి కావడంతో ఆ నిందితున్ని అరెస్ట్ చేసి అతని వద్దనుండి రూ.16 వేల నగదును స్వాధీనం చేసుకోవడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది.10.09.2017న సి.సి.యస్. పోలీస్‌వారికి అందిన సమాచారం మేరకు విజయవాడ సిటీ, గవర్నర్ పేట, చల్లపల్లి బంగళా వద్ద అనుమానాస్పదంగా ఉన్న శ్రీకాకుళపు రత్నాల రామాచారి (26 సం॥) అరెస్ట్ చేసి, అతని వద్దనుండి సుమారు 16 వేల నగదును స్వాధీనం చేసుకోవడం జరిగింది.

-- xx --